క్లుప్తంగా

ఆర్‌ఓపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ అసెంబ్లీ నియోజకవర్గంలో దొంగ ఓట్లను తొలగించకపోవడంపై తెలంగాణ చీఫ్ ఎన్నికల కమిషన్‌కు బీజేపీ ఆధ్వర్యంలో మిర్యాలగూడ ఆర్‌ఓపై ఫిర్యాదు చేసినట్లు ఆ పార్టీ అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ బాణావత్ రతన్‌సింగ్ సోమవారం తెలిపారు. పలు సందర్భాల్లో, సమావేశాల్లో కూడా ఈ విషయంపై అధికారుల దృష్టికి తీసుకెళ్లినా దొంగ ఓట్లను తొలగించకపోవడంపై ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. ఆర్‌ఓపై ఫిర్యాదు చేసిన వారిలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాధినేని శ్రీనివాస్‌రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్ల రమేష్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కనపర్తి సత్య ప్రసాద్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు సీతారాంరెడ్డి, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు సరిత, పట్టణ అధ్యక్షులు వెంకట్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు విద్యాసాగర్, దామరచర్ల మండల పార్టీ అధ్యక్షులు జానకిరాంరెడ్డి, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా వ్యవహరించాలి



ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు

పెద్దవూర : పోలింగ్ బూత్ పరిధిలో ఓటర్లకు అవసరమైన సహకారం అందించే బూత్ లెవల్ అవేర్‌నెస్ గ్రూపు(బీఏజీఎస్) వలంటీర్లు పార్టీలకు అతీతంగా పారదర్శకంగా వ్యహరించాలని ఎంపీడీఓ రమేష్ దీన్‌దయాళ్ అన్నారు. సోమవారం మండలంలోని పలు పోలింగ్ కేంద్రాల్లో బీఏజీఎస్ వలంటీర్లను నియమించి ఎన్నికల విధుల్లో వ్యవహరించాల్సిన అంశాలపై అవగాహన కల్పించారు. బీఏజీఎస్ వలంటీర్లు ఎన్నికల ఫలితాలు వెలువడే వరకు ఎలాంటి రాజకీయ ప్రచారాల్లో పాల్గొనరాదని తెలిపారు. వీటిలో పంచాయతీ కార్యదర్శి, బీఎల్ఓ, ఆశావర్కర్, వీఓఏ, ఎస్‌హెచ్‌జీ సభ్యురాలు, ఫీల్డ్ అసిస్టెంట్, ఉపాధ్యాయుడు, ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ సభ్యులు, తల్లుల కమిటీ సభ్యులు, ఎన్‌జీఓలు సభ్యులుగా ఉంటారని పేర్కొన్నారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ కూన్‌రెడ్డి విజయాకుమారి, ఏ.శైలజ, పానుగోతు ధాకునాయక్, శ్రీదేవి, ఎల్లమ్మ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

'ప్రజా ఆశీర్వాద సభ'ను విజయవంతం చేయాలి

మాడుగులపల్లి : మిర్యాలగూడ పట్టణంలోని ఎన్నెస్పీ క్యాంపు గ్రౌండ్‌లో నేడు (మంగళవారం) నిర్వహించనున్న కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని ఎంపీపీ శ్రీవిద్యరాజు కోరారు. మండల కేంద్రంలో సోమవారం విలేకరులతో ఆమె మాట్లాడారు. మండలంలోని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సభకు భారీగా తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల్లో ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావును నియోజకవర్గ ప్రజలు మరోసారి ఆదరించాలని అభ్యర్థించారు.

ఎస్సీ వర్గీకరణ మాదిగల జన్మహక్కు



మహాసభ కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

హాలియా : ఎస్సీ వర్గీకరణ మాదిగల జన్మహక్కు అని మహాజన సోషలిస్టు పార్టీ నల్లగొండ జిల్లా కోఆర్డినేటర్ ఆదేపు నాగార్జున మాదిగ అన్నారు. నవంబర్ 18న హైదరాబాద్‌లో నిర్వహించనున్న మాదిగల విశ్వరూప మహాసభ ప్రచార కరపత్రాలను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధన కోసం మందకృష్ణ మాదిగ నేతృత్వంలో నిర్వహించే మాదిగల విశ్వరూప మహాసభకు పెద్ద ఎత్తున లక్షలాది మంది పాల్గొని మాదిగల సత్తా చాటాలన్నారు. విశ్వరూప మహాసభను జయప్రదం చేసేందుకు నవంబర్ 5న హాలియాకు మంద కృష్ణ మాదిగ హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహాజన సోషలిస్టు పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మడుపు శ్రీనివాస్, సన్నాహక సదస్సు ఇన్‌చార్జ్ సైదీప్, ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు యాదయ్య, వెంకటయ్య, ప్రసాద్, రాజీవ్, మనీ, శంకర్, శేఖర్, పాల్గొన్నారు.

విశ్వరూప మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

చింతపల్లి : నవంబర్ 18న హైదరాబాద్‌లో నిర్వహించనున్న 'చలో హైదరాబాద్' మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు వింజమూరి కృష్ణయ్య కోరారు. సోమవారం మండల కేంద్రంలో మహాసభ పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా కోఆర్డినేటర్ నాగార్జున, యేసు, గోపాల్, నాగరాజు, భాస్కర్, స్వామి, శ్రీను, కృష్ణ, అరుణ పాల్గొన్నారు.

జానారెడ్డి చేసిన అభివృద్ధి శూన్యం

- నాగార్జున సాగర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నోముల భగత్



త్రిపురారం : పెద్దదేవులపల్లిలో గొర్రె పిల్లతో ఎమ్మెల్యే భగత్‌కు స్వాగతం పలికిన గ్రామస్తులు



మాడుగులపల్లి : అభంగాపురంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే నోముల భగత్

మాడుగులపల్లి : 40ఏళ్ల నుంచి పదవులు అనుభవించిన జానారెడ్డి నియోజకవర్గానికి చేసింది శూన్యమని స్థానిక ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. మండలంలోని అభంగాపురం, గజలాపురం, పూసలపాడు గ్రామాల్లో ఎమ్మెల్సీ కోటిరెడ్డితో కలిసి సోమవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్సీ కోటిరెడ్డి మాట్లాడారు. బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతి సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమన్నారు. దివంగత ఎమ్మెల్యే నోముల నర్సింహయ్య నియోజకవర్గ అభివృద్ధికి చేసిన సేవలను కొనియాడారు. అంతకుముందు అభంగాపురం ఆంజనేయ స్వామి ఆలయంలో భగత్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల ఇన్‌చార్జ్, ట్రైకార్ చైర్మన్ చైర్మన్ ఇస్లావత్ రామచంద్రనాయక్, జెడ్పీ వైస్ చైర్మన్ ఇరుగు పెద్దులు, నిడమనూరు మార్కెట్ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, జవాజి వెంకటేశ్వర్లు, పలువురు సర్పంచులు, ఎంపీపీ సలహాదారు పోకల రాజు, జెడ్పీ కో ఆప్షన్ మోసిన్ అలీ, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బాబయ్య, రాములుగౌడ్ పాల్గొన్నారు.

త్రిపురారం : సాగర్‌లో 36 సంవత్సరాలు ఎమ్మెల్యేగా, 18ఏళ్లు మంత్రిగా చేశానని చెప్పుకుంటున్న జానారెడ్డి గతంలో ఏనాడైనా ప్రజలను కలిశాడా అని ప్రజలు ఆలోచించుకోవాలని సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. సోమవారం మండలంలోని పెద్దదేవుల పల్లి, బాబుసాయిపేట, కంపాసాగర్, దుగ్గెపల్లి, కంపాలపల్లి, కొణతాలపల్లి , జీ అన్నారం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్ నాయక్‌తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. . వ్యవసాయ రంగా అభివృద్ధే ధ్యేయంగా బీఆర్ఎస్ ప్రభుత్వం 24గంటల కరెంట్ ఇస్తుందన్నారు. ఆనాడు జానా రెడ్డి రాష్ట్రంలో 24 గంటల కరెంటు ఇస్తే బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పుకుంటానని అసెంబ్లీ సాక్షిగా మాట్లాడి మాట తప్పారని అలాంటి వ్యక్తి ప్రజల్లో ఓట్లు అడిగే హక్కు లేదన్నారు. ఈ కార్యక్రమాల్లో నిడమనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చంద్రారెడ్డి, సర్పంచ్‌లు అనుముల శ్రీనివాస్ రెడ్డి, శ్రవన్ కుమార్, సుశీల్ నాయక్, మండల అధ్యక్షుడు నరేందర్, ఎంపీటీసీ రాము, జానయ్య, వెంకటాచారి, కృష్ణ, రామచంద్రయ్య, డైరెక్టర్లు, నాగరాజు, దైద రవి, కోటేష్ యాదవ్, వెంకటేశ్వర్లు, నాగరాజు, వనజ, శ్రీనివాస్ పార్టీ నాయకులు, తదతరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక

పెద్దవూర : మండలంలోని నాయినవానికుంట గ్రామానికి చెందిన 20 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ నుంచి సోమవారం రాత్రి జెడ్పీటీసీ అబ్బిడి కృష్ణారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి ఆయన పార్టీ కండువాలను కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో జానపాటి రాంబాబు, చిమట శివ, శ్రీనివాస్, మేకల లింగయ్య, కొట్టె మహేష్, వెంకటదుర్గయ్య, చినరాం బాబు, రవి, బిక్షం ఉన్నారు.

బీఆర్ఎస్ విజయానికి కృషి చేయాలి

- మిర్యాలగూడ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భాస్కర్‌రావు



కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడ : అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ విజయానికి కార్యకర్తలు కృషి చేయాలని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. సోమవారం దామరచర్ల మండలంలోని కొండ్రపోల్ గ్రామానికి చెందిన 30 మంది కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు రాజీనామా చేసి బీఆర్ఎస్ నాయకులు కొడాలి ప్రభాకర్‌రావు, పరంగి సురేష్‌ల ఆధ్వర్యంలో స్థానిక బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాల కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించి మాట్లాడారు. గ్రామాల్లోని ఇంటింటికి తిరిగి బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, బీఆర్ఎస్ నాయకులు నాగార్జునచారి పాల్గొన్నారు.

ప్రజా ఆశీర్వాద సభాస్థలి పరిశీలన

మిర్యాలగూడ : పట్టణంలోని ఎన్ఎస్పీ క్యాంపు గ్రౌండ్‌లో నేడు నిర్వహించే సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. సోమవారం స్థానిక ఎన్ఎస్పీ క్యాంపు గ్రౌండ్‌లోని సభాస్థలిని ఎమ్మెల్యే భాస్కర్‌రావు పరిశీలించి మాట్లాడారు. సభ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయన్నారు. బహిరం సభ నిర్వహించే ప్రదేశంలో వర్షం వచ్చినా ఇబ్బంది లేకుండా భారీ ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అన్నభీమోజు నాగార్జునచారి, సిద్ధార్థ పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ సభకు భారీగా తరలి రావాలి

వేములపల్లి : మిర్యాలగూడ పట్టణంలోని మంగళవారం క్యాంప్ గ్రౌండ్‌లో నిర్వహించే సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, ప్రజలు భారీగా హాజరు కావాలని మండల పార్టీ అధ్యక్షుడు నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని శెట్టిపాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిర్ర మల్లయ్యయాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్టా మల్లేష్‌గౌడ్, గౌరు శ్రీను, ఇరుగు వెంకటయ్య, మజ్జిగపు సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గులాబీ జెండా ఎగరడం ఖాయం

- దేవరకొండ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రవీంద్రకుమార్



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

దేవరకొండ : రానున్న ఎన్నికల్లో దేవరకొండ ఖిలాపై గులాబీ జెండా ఎగరడం ఖాయమని దేవరకొండ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి రమావత్ రవీంద్రకుమార్ ధీమా వ్యక్తం చేశారు. సోమవారం స్థానికంగా ఏర్పాటు చేసిన పట్టణ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరై ఆయన మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపునకు పార్టీ శ్రేణులు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. నేడు దేవరకొండలో నిర్వహించనున్న ప్రజా ఆశీర్వాద సభకు నియోజకవర్గం నుంచి 80వేల మంది హాజరుకానున్నట్లు తెలిపారు. అబద్ధపు ప్రచారాలను కార్యకర్తలు, నాయకులు తిప్పికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రహత్‌అలీ, నాయకులు గాజుల ఆంజనేయులు,నీల రవి,పొన్నెబోయిన సైదులు, అంజిగౌడ్, రయిస్, జయప్రకాష్, చిత్రం ప్రదీప్, తౌఫిక్, ఇలియాస్ తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలు కాంగ్రెస్‌తోనే సాధ్యం

- నాగార్జున సాగర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు జైవీర్‌రెడ్డి



హాలియా : కౌన్సిలర్ శ్రీనివాస్‌ను కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్న జైవీర్‌రెడ్డి

హాలియా : ప్రజలకు ఇచ్చిన హామీల అమలు కేవలం కాంగ్రెస్‌కే సాధ్యమవుతుందని సాగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు జైవీర్‌రెడ్డి అన్నారు. హాలియా మున్సిపాలిటీలోని మూడో వార్డు బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అన్నెపాక శ్రీనివాస్‌తో పాటు 12వ వార్డుకు చెందిన మరికొంత మంది కార్యకర్తలు సోమవారం హాలియా పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జైవీర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. వారికి ఆయన కాంగ్రెస్ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జైవీర్‌రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అనుముల అధ్యక్షుడు కుందూరు వెంకట్‌రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, సీనియర్ నాయకులు చెరుకూరి సుబ్బారావు, ఓబీసీ సెల్ అధ్యక్షుడు పిల్లి ఆంజనేయులు, మాజీ స్పంచ్ జూపల్లి శ్రీనివాస్, నాయకులు పాంపాటి శ్రీనివాస్, చెరుపల్లి ముత్యాలు, చల్లా మట్టారెడ్డి, అన్వరుద్దీన్, మధుసూధన్‌రావు, మోటమర్రి సురేందర్ ముక్కమాల సర్పంచ్ నరేందర్‌రావు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు యడవెల్లి రంజిత్ తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్‌తోనే ప్రజాసంక్షేమం

త్రిపురారం : తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తేనే అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందుతాయని నాగార్జున సాగర్ నియోజక వర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు జైవీర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని జీఅన్నారం గ్రామానిక చెందిన మేడ సంతోష్ రెడ్డి, రవి, చిత్రం నరేష్ ఆధ్వర్యంలో ఆ గ్రామ సర్పంచ్ చిలుక సుభాష్‌రెడ్డితో పాటుగా 3వార్డు సభ్యులు, 30 కుంటుంబాల బీఆర్ఎస్ కార్యకర్తలు అలాగే బడాయి గడ్డ సర్పంచ్ బాలు నాయక్‌తో పాటుగా 10కుటుంబాల బీఆర్ఎస్ కార్యకర్తలు జైవీర్ రెడ్డి సమక్ష్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన బీఆర్ఎస్ నాయకులకు జైవీర్ రెడ్డి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ముడిమళ్ల బుచ్చి రెడ్డి, ఎంపీపీ గౌరవ సలహాదారు అనుముల శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ధనావత్ భాస్కర్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ బిట్టు రవి కుమార్, వైస్ ఎంపీపీ మట్టయ్య, కసిరెడ్డి నరేష్, జానయ్య, పీబీ శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పీబీ రవి, శ్రీనివాస్, బాలకృష్ణ, నగిరి శ్రీనివాస్, వెంకట్రాం, రవీందర్ రెడ్డి, శ్రీనివాస్, హనుమయ్య, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆదరించండి.. అభివృద్ధి పూర్తి చేస్తా

పెద్దవూర : ఈ ఎన్నికల్లో ఆదరించి ఎమ్మెల్యేగా గెలిపించండి.. నియోజకవర్గంలో తన తండ్రి మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి హయాంలో మిగిలిపోయిన అభివృద్ధిని పూర్తి చేస్తానని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు జైవీర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని తంగెళ్లతండా, పాల్తీతండాలకు చెందిన బీఆర్ఎస్ పార్టీ నుంచి 50 కుటుంబాలు మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి ఆధ్వర్యంలో ఆయన సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి జైవీర్‌రెడ్డి పార్టీ కండువాలను కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. మాజీ ఎంపీపీ రమావత్ శంకర్‌నాయక్, శ్రీనునాయక్ పాల్గొన్నారు.

నిడమనూరు : మండలంలోని ముకుందపురంలో సోమవారం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నూకల వెంకటరెడ్డి ఆయన అనుచరులు 120 కుటంబాలు బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ చేరారు. వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఇదే వేదికపై మండలంలోని గుంటిపల్లికి చెందిన బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో యడవెల్లి రంగశాయిరెడ్డి, నందికొండ మట్టారెడ్డి, మాజీ ఎంపీపీ అంకతి వెంకటరమణ, వల్లభరెడ్డి, శివమారయ్య, నర్సింగ్ విజయ్‌కుమార్, శ్రీనివాస్ యాదవ్, మల్లేష్, శ్రీను, సత్యం, పాల్గొన్నారు.

ఐకేపీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



అడవిదేవులపల్లి : ఉల్సాయిపాలెంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఏపీఎం

అడవిదేవులపల్లి : రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏపీఎం ఝాన్సీ, సీసీ విజయకుమారీ, ఏఈఓ మహేష్‌నాయక్ అన్నారు. సోమవారం అడవిదేవులపల్లి మండలం ఉల్సాయిపాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. రైతులు తమ వరి ధాన్యాన్ని 17శాతం తేమ ఉండేలా ఆరబెట్టుకొని, తాలు లేకుండా తీసుకొచ్చి మద్దతు ధర పొందాలన్నారు. గ్రేడ్-ఏ మద్దతు ధర రూ. 2203లు సాధారణ రకం మద్దతు ధర రూ.2183లు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికార సిబ్బంది ఉన్నారు. .

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మద్దతు ధర

వేములపల్లి : రైతులు పండించిన ధాన్యానికి మద్దతు ధర కేవలం ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలోనే లభిస్తుందని జిల్లా ప్రాజెక్టు మేనేజర్ రామలింగయ్య అన్నారు. సోమవారం మండలంలోని ఆమనగల్లు గ్రామంలో ఐకేపీ కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం అనూక్, సీసీ రమణయ్య, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు కొంచెం నాగమణి, సిబ్బంది దివ్య, లూర్థమ్మ, సైదమ్మ, జానమ్మ, శ్రీలత, రైతులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే



పెద్దఅడిశర్లపల్లి : కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న బాలునాయక్

పెద్దఅడిశర్లపల్లి : రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే దేవరకొండ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నేనావత్ బాలునాయక్ అన్నారు. శుక్రవారం కాంగ్రెస్ జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ అలుగుబెల్లి శోభారాణీ ఏవిరెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని గుడిపల్లి, రోళ్లకల్లు, భీమనపల్లి, ఘనపురం, పోల్కంపల్లి, నడింబాయిగూడెం, పెద్దగట్టు, కొట్టాలగడ్డ గ్రామాలకు చెందిన వివిధ పార్టీల నుండి వచ్చిన సుమారు 400 కుటుంబాలకు చెందిన నాయకులకు, కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం అంగడిపేట ఎక్స్ రోడ్ వద్ద పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. పార్టీలో చేరిన వారిలో రోళ్లకల్లు సర్పంచ్ మారేపల్లి లక్ష్మమ్మ, ఇటీకాల జగన్‌మోహన్ రెడ్డి, భీమనపల్లికి చెందిన శ్రీనివాస్‌రెడ్డి, పెద్దగట్టు ఉప సర్పంచ్ మోతీలాల్‌నాయక్, మాజీ డైరెక్టర్ వెంకట్‌రెడ్డి, వార్డుమెంబర్లు శ్రీనివాస్, మాజీ సర్పంచ్ వెంకటయ్య, వెంకటేశ్వర్‌రెడ్డి, చంద్రారెడ్డి, రామలింగయ్య, బిక్షంలు ఉన్నారు.

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిక

చింతపల్లి : చింతపల్లి మండలం నుంచి సాయిరెడ్డి గూడెం, రాయినిగూడెం, కుర్మేడు గ్రామాలకు చెందిన పలువురు కార్యకర్తలు సోమవారం దేవరకొండ మాజీ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు

కొండమల్లేపల్లి : పట్టణానికి చెందిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు సోమవారం ఆ పార్టీ నాయకుడు చుండూరి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో దేవరకొండ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బాలునాయక్ సమక్షంలోకాంగ్రెస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే మండల పార్టీ అధ్యక్షుడు వేమన్‌రెడ్డి, మంగ్యానాయక్‌ల ఆధ్వర్యంలో సోమవారం మండల పరిధిలోని రాముని గుండ్ల తండా, కొల్‌ముంతలపహాడ్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీధదర్‌రెడ్డి, సిరాజ్‌ఖాన్, వేమన్ రెడ్డి, మారయ్య, శ్రీనివాస్, శేఖర్ పాల్గొన్నారు.

కుటుంబపాలనకు తెరదించే సమయం ఆసన్నమైంది



పెద్దవూర : ఓటు అభ్యర్థిస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి

పెద్దవూర : నియోజకవర్గంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల కుటుంబ పాలనకు తెరదించే సమయం ఆసన్నమైందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కంకణాల శ్రీధర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని కోమటికుంటతండా, బాసోనిబావితండాలలో నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి, తన సతీమణి కంకణాల నివేదితారెడ్డిని గెలిపించాలని ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. ఆటోలో వెళ్తున్న కూలీలు, ప్రయాణికులను సైతం కమలం గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు నర్సింహా, కన్వీనర్ పాల్తీ శంకర్‌నాయక్, జగన్‌నాయక్ పాల్గొన్నారు.

తిరుమలగిరి(నాగార్జునసాగర్): బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండు పార్టీలు ఇప్పటి వరకు గిరిజనులను ఓటు బ్యాంకుకోసం వాడుకున్నారే తప్ప వారికి చేసిందేమీ లేదని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి కంకణాల నివేదితారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని జాల్‌తండాలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నివేదితారెడ్డి సమక్షంలో జాల్‌తండా మాజీ సర్పంచ్ జటావత్ పంతు నాయక్ పాటు కాంగ్రెస్ పార్టీకి చెందిన 15కుటుంబాలు బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా వారికి ఆమె పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పాండు నాయక్, నాయకులు స్వాతి, సూర్య ఉన్నారు.

ప్రిన్సిపాల్‌ను సర్వీస్ నుంచి తొలగించాలి



ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ధర్నా చేస్తున్న ఎస్ఎఫ్ఐ, ఐద్వా సంఘం నాయకులు

హాలియా : మహిళా లెక్చరర్‌ను వేదింపులకు గురిచేస్తున్న హాలియా ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్స్‌పాల్‌ను వెంటనే సర్వీస్ నుంచి రిమూవ్ చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్, ఐద్వా నాయకురాలు కారంపూడి ధనమ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ, ఐద్వా సంఘం ఆధ్వర్యంలో సోమవారం హాలియా ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యాబుద్ధులు చెప్పే ప్రిన్సిపాల్ మహిళ లెక్చరర్లపై అసభ్యంగా వర్తిస్తూ లైంగిక వేదింపులకు పాల్పడుతున్నారన్నారు. ప్రిన్సిపాల్ వేదింపులకు భరించలేక ఇదే కళాశాలలో గతంలో పని చేసిన మహిళా లెక్చరర్ అతడిపై ఇంటర్ బోర్డు కార్యదర్శి, విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, కమిషనర్ కార్యాలయంలో ఫిర్యాదు చేసినట్లు వారు పేర్కొన్నారు. ప్రిన్స్‌పాల్ వేదింపులకు భరించలేని మహిళా లెక్చరర్‌ను హాలియా పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో కేసు కూడా నమోదైనట్లు తెలిపారు. మహిళా లెక్చరర్లను వేదింపులకు గురిచేస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్స్‌పాల్‌పై విచారణ చేపట్టి అతనిని సర్వీస్ నుంచి రిమూవ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కోరే రమేష్, అనుముల మండల అధ్యక్షుడు ఆలేటి చందు, రేవతి, పూజిత, కలాం, భవాని, కోటేశ్వరీ, అంజలి, దివ్య పాల్గొన్నారు.

జిల్లా ఏర్పాటుపై స్పష్టమైన హామీ ఇవ్వాలి



ర్యాలీ నిర్వహిస్తున్న జిల్లా సాధన సమితి నాయకులు

మిర్యాలగూడ అర్బన్ : జిల్లా ఏర్పాటుపై ముఖ్యమంత్రి కేసీఆర్ స్పష్టమైన ప్రకటన చేయాలని జిల్లా సాధన సమితి స్టీరింగ్ కమిటీ సభ్యులు జాడి రాజు అన్నారు. సోమవారం పట్టణంలో జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడారు. అన్ని అర్హతలు, వనరులు ఉన్న మిర్యాలగూడను జిల్లాగా ఏర్పాటు చేయకపోవడంతో ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాధన సమితి నాయకులు ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, ఎండి.మునీర్, జ్వాల వెంకటేశ్వర్లు, మాడుగుల శ్రీనివాస్, ఎరుకల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు అంజయ్య, రవి, జయరాజు, పరమేశ్వరి, హాస్లీ, జోసెఫ్, దశరథ, సైదులు. రంగారావు, సత్యనారాయణ, గుప్త, వెంకన్న, శ్రీను, కాశయ్య, సైదులు. రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కళ్లకు గంతలు కట్టుకొని నిరసన

మిర్యాలగూడ టౌన్: అన్ని అర్హతలు కలిగిన మిర్యాలగూడను జిల్లాగా ప్రకటించాలని కోరుతూ సోమవారం బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు బంటు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కళ్లకు గంతలు కట్టుకొని, నల్ల జెండాతో పాటు నల్ల టవల్‌తో నిరసన వ్యక్తం చేశారు. మంగళవారం ముఖ్యమంత్రి కేసీఆర్ మిర్యాలగూడలో జరిగే ఆశీర్వాధ సభలో మిర్యాలగూడ జిల్లాను ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు నాగరాజు, ఏడుకొండలు, నారాయణ, ఎల్లయ్య, శ్రీనివాస్, రాములు, చారీ, ప్రమీల, జయ, హరిక, యామిని, పరమేష్, రమేష్ తదితరులున్నారు.

హామీలు అమలు చేయని బీఆర్ఎస్

దేవరకొండ : గత అసెంబ్లీ ఎన్నికల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ దేవరకొండ నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయకుండా మళ్లీ ప్రజలను మభ్యపెట్టి ఓట్లు ఎలా అడుగుతున్నారని జేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కేతావత్ లాలునాయక్ ప్రశ్నించారు. సోమవారం దేవరకొండలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నేడు జరగనున్న బీఆర్ఎస్ సభలో స్థానిక ఎమ్మెల్యే రవీంద్రకుమార్ ముఖ్యమంత్రి కేసీఆర్‌తో దేవరకొండను జిల్లాగా ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటన జారీ చేయించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో అసెంబ్లీ కన్వీనర్ ఏటి.కష్ణ, కర్నాటి సురేష్, చెనమోని రాములు, జెల్దా భాస్కర్, అంజి, సందీప్, గోపి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

పెద్దవూర : మండలంలోని పర్వేదుల గ్రామానికి చెందిన దుబ్బ ఇద్దయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సభ్యులు మహేష్, బుసిరెడ్డి నర్సింహారెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న పాండురంగారెడ్డి

తక్కువ వడ్డీకి గృహ రుణాలు

నల్లగొండ టౌన్ : ప్రజలకు అత్యంత తక్కువ వడ్డీకి గృహ రుణాలను యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అందిస్తోందని బ్యాంకు మహబూబ్‌నగర్ రీజినల్ హెడ్ ఆర్.సత్యనారాయణ అన్నారు. సోమవారం ప్రకాశం బజార్‌లోని నూతన భవనంలోకి మార్చిన బ్యాంకు రిటైల్ లోన్ పాయింట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఖాతాదారులకు గృహ రుణాలను, వ్యక్తిగత రుణాలు, వాహన రుణాలు, ఉన్నత విద్యా రుణాలను తక్కువ వడ్డీకి అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చీఫ్ మేనేజర్ శ్రీనివాస్, సిబ్బంది, బ్రాంచ్ మేనేజర్లు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



పిట్టలగూడెంలో పూర్వ విద్యార్థులతో ఆనాటి గురువులు

గుర్రంపోడు : మండలంలోని పిట్టలగూడెం జెడ్పీ ఉన్నత పాఠశాల పదో తరగతి 2004-05 సంవత్సరం బ్యాచ్ విద్యార్థులు సోమవారం పాఠశాల ఆవరణలో పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. అనాటి జ్ఞాపకాలను గుర్తుకుచేసుకున్నారు. గురువులు నేర్పిన క్రమశిక్షణతో తాము జీవితంతో రాణించగలుగుతున్నామన్నారు. గురువులైన కె. విష్ణువర్ధన్ రెడ్డి, ఓరుగంటి శ్రీనివాస్, యాదగిరి, పులిరాజు, పీఈటీ కవితలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు నర్సింహా, రవీందర్, నవీన్‌రెడ్డి, యాలాద్రి, కరుణాకర్, మరెడ్డి శ్రీలత పాల్గొన్నారు.